ఢిల్లీకి వెళ్లిన మందకృష్ణమాదిగ

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఢిల్లీకి వెళ్తున్న మందకృష్ణ మాదిగ

సికింద్రాబాద్,ఫిబ్రవరి5: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణమాదిగ సోమవారం ఢిల్లీకి వెళ్లారు.ఎస్సీ వర్గీకరణ కోసం ఢిల్లీకి బయలుదేరిన వెళ్లినట్లు ఎంఎస్‌పీ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ తెలిపారు. ఈనెల 6న సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ అంశంపై విచారణ నేపథ్యంలో ఢిల్లీ కేంద్రంగా జరిగే ఉద్యమ కార్యాచరణ, అలాగే ఢిల్లీలో చేయాల్సిన కసరత్తులు పై మంద కృష్ణ మాదిగ ఢిల్లీబాట పట్లారు.ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ఢిల్లీకి బయలు దేరి వెళ్లారని నాయకులు తెలిపారు.

గాంధీ విగ్రహం పరిసరాల్లో అంధకారం

- కరువైన పచ్చదనం
- నిర్వహణను గాలికొదిలిన హెచ్ఎండీఏ అధికారులు

గాంధీ దవాఖాన ఎదురుగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహం వద్ద అంధకారం

బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 5: గాంధీ దవాఖాన ఎదురుగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహం, పరిసరాలు అంధకారంలో ఉంటున్నాయి. రెండేండ్ల క్రితం అప్పటి సీఎం కేసీఆర్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పరిసరాల్లో పచ్చదనాన్ని పెంచడం, సంరక్షణ, నిర్వహణ బాధ్యతలు చేపట్టిన హెచ్ఎండీఏ అధికారులు కొంత కాలం తరువాత నిర్లక్ష్యం వహించారు. మొదట్లో మెట్రో పిల్లర్‌కు ఒక హెలోజెన్ బల్బ్ పెట్టారు. కొంతకాలానికి అది పనిచేయడం మానేసింది. దాంతో ఆరు నెలలుగా విగ్రహంతో పాటు పరిసరాల్లో అంధకారం నెలకొంది. చీకట్లో దవాఖానకు వచ్చే రోగులు, వారి కుటుంబ సభ్యులు కూడా ఇబ్బంది పడుతున్నారు. దీనిపై స్థానికులు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో జీహెచ్ఎంసీ వీధి దీపాల విభాగం అధికారులు వచ్చి సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభానికి ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేశారు. అవి విగ్రహానికి దూరంగా రోడ్డు ఉండడం వల్ల చీకటిగా కనిపిస్తున్నది. ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని హెచ్ఎండీఏ అధికారులు మహాత్మా గాంధీ విగ్రహానికి, పరిసరాలకు వెలుగు వచ్చేలా లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

స్పీకర్‌కు సన్మానం

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఎం.శివకుమార్ లాల్, టి.మనోజ్‌కుమార్, నాగరాజ్ తదితరులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించారు.

–బన్సీలాల్‌పేట్

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు సన్మానం

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 5: మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సోమవారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయ పాలక మండలి సభ్యుడు చొల్లేటి రమేశ్, న్యూ క్లబ్ అధ్యక్షులు నోముల ప్రకాశ్, గంగి శెట్టి సూర్యప్రకాశ్, లింగ మధు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు పూలబొకేను అందజేసి శాలువాతో సత్కరించారు.

హనుమాన్ ఆలయంలో పూజలు

అమీర్‌పేట్ ఫిబ్రవరి 5: సనత్‌నగర్ హనుమాన్ ఆలయంలోని శివాలయంలో స్వామివారికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రిపుంజయ్యస్వామి వారికి తమలపాకులు, పూలు పండ్లతో విశేషాలంకరణ చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు.

గంగపుత్రుల సమావేశానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

సికింద్రాబాద్,ఫిబ్రవరి5: బీఆర్ఎస్ పార్టీ ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను పలువురు గంగపుత్ర సంఘం నాయకులు సోమవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారాసిగూడ గంగపుత్ర సంఘం అభివృద్ధిపై ఆయనతో చర్చించారు. ఈనెల 28న జరిగే గంగపుత్ర సంఘం 28వ సర్వ సభ్య సమావేశానికి రావాలని కోరారు.ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను ఆహ్వానించినట్లు ఆసంఘం అధ్యక్షుడు పూస రాజ్‌రాజ్ కుమార్ తెలిపారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 5: రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం... మల్కాజ్‌గిరి–తుకారంగేట్ రైల్వే స్టేషన్ల మధ్య సోమవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గాంధీ మార్చూరీకి తరలించారు. మృతుడి వయసు సూమారు 45–50 సంవత్సరాలు ఉంటాయని పోలీసులు వెల్లడించారు. మృతుడి ఆత్మహత్యకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతుడి ఒంటి పై తెలుపు రంగు చొక్కా, బ్రౌన్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వివరాలకు 8919705664, 8712658584నంబర్లను సంప్రదించాలని పోలీసులు కోరారు.

అమ్మవారిని దర్శించుకుంటున్న డిప్యూటీ మేయర్ దంపతులు

వర్గల్‌లో డిప్యూటీ మేయర్ పూజలు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 5: సిద్దిపేట జిల్లా వర్గల్ సరస్వతీ ఆలయాన్ని సోమవారం నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతరెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు శోభన్‌రెడ్డితో కలిసి దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు వివరించారు.

మేడిబావిలో అధికారులతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ హేమ

సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

సికింద్రాబాద్,ఫిబ్రవరి5: సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని మేడిబావి ప్రాంతంలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను సోమవారం అధికారులతో కలిసి కార్పొరేటర్ హేమ పరిశీలించారు. నూతన రోడ్డు పనులు త్వరగా మొదలు పెట్టాలని అధికారులను ఆమె ఆదేశించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ..డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో దాదాపు రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో ఏఈ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి కృషి

కాచిగూడ: డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లుకార్పొరేటర్ ఉమాయాదవ్ అనారు. చెప్పల్‌బజార్ నుంచి లాల్‌బహదూర్ స్కూల్ వరకు జరుగుతున్న డ్రైనేజీ పనులను సోమవారంకార్పొరేటర్ పరిశీలించారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE I ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURTS, AT: SECUNDERABAD
O.P.No. 02 of 2024 (In the matter of Permission for Appointment of Manager & for the sale of Property belonging to unsound person)
Between:-
1. N.Srinivas Rao S/o. Late Sri N.Ramchander Rao, Aged 68 years, Occ: Retired
2. N.Rohit S/o. N.Srinivas Rao aged 40 years, Occ: Pvt. Employee,
Both are R/o. H.No.10-3-56-1/502, East Marredpally, Behind S.B.I. Secunderabad - 500026, T.S.
...Petitioners
And
All concerned ...Respondent
To
1. All concerned
WHEREAS the above named Petitioners has filed above O.P. No. 02 2024. U/s 50 & 54/2 R/w Section 59 (3) of The Mental Health Act 1987.
Take notice that the above matter is posted to 21.02.2024 for your appearance and you are directed to appear before the court on the said date at 10.30 AM either in person or through an advocate. Take notice that in default of your appearance on the day above mentioned, the original petition will be heard and decided in your absence.
BY ORDER OF THE COURT
Sd/- **T. SURYAKIRAN,** Advocate
PLOT NO.54, ROAD NO. 4 TMC, MAHINDRA HILLS SECUNDERABAD 500 026. **Cell: 99490 60608**

పద్య సంపుటిని ఆవిష్కరిస్తున్న ప్రముఖ కవి డాక్టర్ దాసరి వెంకటరమణ

కంద మందారమాల పద్య సంపుటి ఆవిష్కరణ

ముషీరాబాద్, ఫిబ్రవరి 5: యాముజాల కళా సమితి, రాగ సప్త స్వరమ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం చిక్కడపల్లిలో సహజ కవి యాముజాల రామచంద్రన్ రచించిన వేంకటేశునికి పంచ సహస్ర రమణీయ కంద మందారమాల పద్య సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి డాక్టర్ దాసరి వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొని పంచ సహస్ర రమణీయ కంద మందారమాల గ్రంథాన్ని ఆవిష్కరించారు. విశ్రాంత దూరదర్శన్ అదనపు డైరెక్టర్ జనరల్ రేవూరు అనంత పద్మనాభరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్. సుధాకర్‌రెడ్డి, వీఎస్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ మైదానంలో జావెద్‌అలీ గీతాలాపన

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కొనసాగుతున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో గ్లోబల్ కల్చరల్ ఫెస్టివల్ ఆధ్వర్యంలో భారతీయ నేపథ్య గాయకుడు జావెద్‌అలీ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్లోబల్ కల్చరల్ ఫెస్టివల్ సలహాదారు డాక్టర్ ప్రభాశంకర్, కన్వీనర్ ముఖైర్ హైదర్‌లు జావేద్ అలిని సన్మానించారు. – *అబిడ్స్, ఫిబ్రవరి 5*

ఆకట్టుకున్న హరికథా గానం

కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో విశ్రాంత ఐఎఎస్ అధికారి కేవీ రమణాచారి జన్మదినాన్ని పురస్కరించుకొని పద్మకాలనీ శంకరమఠంలో సోమవారం శ్రీనివాస కల్యాణం హరికథా గానం పలువురినీ విశేషంగా ఆకట్టుకుంది. విశ్వనాథ జయరాములు శ్రీనివాస కల్యాణ సన్నివేశాలను వివరించగా ఈ కార్యక్రమంలో విద్యుత్ రెగ్యులేటరీ మాజీ సభ్యుడు పీ రఘు, నవలా రచయిత ముదిగొండ శివప్రసాద్ పాల్గొని భాగవతార్‌ను సత్కరించారు.

– *ముషీరాబాద్, ఫిబ్రవరి 5*

నేటి నుంచి యాదాద్రి నృత్యోత్సవం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 5 : కళాకృతి నృత్యాలయ, సికింద్రాబాద్ వ్యవస్థాపక ప్రిన్సిపాల్ ఎం. భారతి సంచాలకత్వంలో ఈ నెల 6,7 తేదీలలో రవీంద్రభారతిలో నిర్వహించనున్న యాదాద్రి అఖిలభారత జాతీయ నృత్యోత్సవం గోడపత్రికను మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక ప్రిన్సిపాల్ ఎం.భారతి మాట్లాడుతూ.. పద్మశ్రీ, సంగీత నాటక అకాడమీ అవార్డు, ఆ స్థాయి గుర్తింపు పొందిన నిపుణులతో ఏర్పాటు చేసిన ఈ ప్రతిష్టాత్మక నృత్యోత్సవానికి ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా క్లాసికల్ డ్యాన్స్ ఫెస్టివల్ చైర్మన్ , ద డ్యాన్స్ ఇండియా ఆంగ్ల మాసపత్రిక సంపాదకులు బీఆర్ విక్రమ్‌కుమార్‌గౌడ్ చైర్మన్‌గా వ్యవహరిస్తారని అన్నా రు. ఈ ఉత్సవాలను సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయండి

శాంతినగర్‌లో సీవరేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్

అడ్డగుట్ట, ఫిబ్రవరి 5: అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీశ్రీనివాస్ ఆదేశించారు.సోమవారం శాంతినగర్‌లోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న సీవరేజీ పైపు లైన్ పనులను అధికారులు, పార్టీశ్రేణులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ... అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సహకారంతో పరిష్కరిస్తానని ఆమె తెలిపారు.బస్తీలవారీగా ఎలాంటి సమస్యలున్నా ప్రజలు తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 5 : గుట్టచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న జూదరులను పోలీసులు అరెస్టు చేసిన సంఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ దయాకర్ కథనం ప్రకారం... అడ్డగుట్ట, తుకారాంగేట్, మల్కాజ్‌గిరి ప్రాంతాలకు చెందిన పది మంది జూదరులు ఆదివారం తుకారాంగేట్ నందనార్‌నగర్‌లోని ఓ ఇంట్లో గుట్టు చప్పుడుకాకుండా పేకాట ఆడుతున్నారు. సమాచారం అందుకున్న తుకారాంగేట్ పోలీసులు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న పదిమంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.15 వేల నగదు, 10 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేటి నుంచి సాయన్న వర్ధంతి కార్యక్రమాలు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 5: ఈనెల 6 నుంచి ఈనెల 19వ తేదీ వరకు దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న ప్రథమ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు రెండో వార్డుకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేతలు తెలిపారు. సోమవారం రసూల్‌పురాలోని ముదిరాజ్ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గణేశ్ టెంపుల్ ధర్మకర్త ఆంజనేయులు, పెరుమాల్ వెంకటేశ్వర స్వామి ఆలయ సభ్యులు నరేశ్, బోయిన్‌పల్లి మార్కెట్ డైరెక్టర్ నయీం, నేతలు రఘురామ్, జిలానీలతో పాటు పలువురు పాల్గొని మాట్లాడారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న వర్ధంతి సందర్భంగా నేటి నుంచి రెండో వార్డులోని ప్రతి బస్తీ, కాలనీల్లో సంతాపం ప్రకటించడంతో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.

19వ తేదీన సిల్వర్ కంపౌండ్‌లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద ఉన్న సాయన్న విగ్రహానికి నివాళులర్పించి అన్నదానం చేస్తామన్నారు. రెండో వార్డు అభివృద్ధికి సాయన్న ఎంతో కృషి చేశారని,ఆయన చొరవతోనే సిల్వర్ కంపౌండ్‌లో డబుల్ ఇండ్ల కలసాకారమైందన్నారు.కంటోన్మెంట్‌లో పెద్ద ఎత్తున సాయన్న వర్ధంతి వేడుకలను నిర్వహించనున్నామని చెప్పారు. కార్యక్రమంలో శ్రీనివాస్ ముదిరాజ్, ధన్‌రాజ్, బాలరాజ్, గపూర్, రఫిక్ భాయ్, శహెద్, గౌస్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న రెండో వార్డుకు చెందిన బీఆర్ఎస్ నేతలు

సీఐ,ఎస్ఐకి బీఆర్ఎస్ నేతల సన్మానం

కంటోన్మెంట్, ఫిబ్రవరి 5: బేగంపేట ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రామయ్యను సోమవారం పోలీస్ స్టేషన్‌లో రెండో వార్డుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ రామయ్యను, ఎస్సై ప్రమోద్‌రెడ్డిని శాలువాతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గణేశ్ టెంపుల్ ధర్మకర్త ఆంజనేయులు, పెరుమాల్ వెంకటేశ్వర స్వామి ఆలయ సభ్యులు నరేశ్, బోయిన్‌పల్లి మార్కెట్ డైరెక్టర్ నయీం, నేతలు రఘురామ్, జిలానీ,శ్రీనివాస్ ముదిరాజ్, ధన్‌రాజ్, బాలరాజ్, గపూర్, రఫిక్ భాయ్, శహెద్, గౌస్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

బొల్లారం,ఫిబ్రవరి 5: పల్లవి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్ చైర్మన్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ ప్రో వైస్ చైర్మన్ మల్కా కొమురయ్య నేతృత్వంలోనోవాకేర్ దవాఖాన సహకారంతో సోమవారం మడ్‌పోర్డు మహంకాళీ ఆలయం ఆవరణంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు చేశారు.ఈ శిబిరంలో నోవాకేర్ దవాఖాన సీఈఓ డాక్టర్ ప్రమోద్ గుప్తా,డాక్టర్ హసినిచిట్టపురెడ్డి,తేజస్విని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు ఓయూకు ఎమ్మెల్సీ 'బల్మూరి' రాక

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి5 : ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగుల సమస్యలపై మంగళవారం నిర్వహించనున్న కార్యక్రమానికి ఎమ్మెల్సీ, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ హాజరుకానున్నారు. 'ప్రభుత్వ ఉద్యోగాలు పొందడంలో సమస్యలు – పరిష్కార మార్గాలు' అనే అంశంపై ఓయూ ఆర్ట్స్ కళాశాలలోని రూం నంబర్ 57లో ఉదయం పది గంటలకు జరుగనున్న కార్యక్రమంలో ప్రముఖ పోటీ పరీక్షల నిపుణుడు అశోక్‌తో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించనున్నట్లు ఎన్ఎస్‌యూఐ ఓయూ అధ్యక్షుడు మేడ శ్రీను తెలిపారు. జీవో నం. 46, గ్రూప్ 1,2,3 ఉద్యోగ పోస్టుల పెంపు, గ్రూప్ 4 ఫలితాలు, గురుకుల విద్యాసంస్థల్లో నియామక పరీక్ష ఫలితాల విడుదల, ఎక్సైజ్ విభాగం ఉద్యోగాలకు ఎత్తు, మెగా డీఎస్సీ తదితర అంశాలపై ఆయన మాట్లాడతారని వివరించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు, ప్రొఫెసర్లు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

లాలాగూడ ఎస్‌హెచ్‌వోగా పల్లె పద్మ

బాధ్యతలు స్వీకరిస్తున్న పద్మ

ఉస్మానియా యూ నివర్సిటీ, ఫిబ్రవరి 5: లాలాగూడ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా పల్లె పద్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

నాంపల్లి పీఎన్‌బీ నూతన బ్రాంచి ప్రారంభం

సిటీబ్యూరో, ఫిబ్రవరి 5(నమస్తే తెలంగాణ): నాంపల్లి పంజాబ్ నేషనల్ బ్యాంకును అబిడ్స్‌లోని చిరాగ్ ఆలీ లైన్‌లో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయంలోకి మార్చినట్లుగా బ్యాంకు అధికారులు వెల్లడించారు. ఈ కార్యాలయాన్ని హైదరాబాద్ జోనల్ హెడ్ దీపక్ కుమార్ శ్రీవాత్సవ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఎన్‌బీవన్ మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలని, అన్ని రకాల బ్యాంకింగ్ సేవలను పొందేందుకు వీలుగా, సులభంగా ఆపరేట్ చేసేలా మొబైల్ యాప్‌ను తీర్చిదిద్దనట్లుగా తెలిపారు. సర్కిల్ హెడ్ ఎన్‌వీఎస్‌పీ రెడ్డి, నాంపల్లి బ్రాంచి మేనేజర్ మయూర్ గందమ్వార్, వినియోగదారులుపాల్గొన్నారు.

తెలంగాణ మిస్టర్ బాడీబిల్డింగ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

మెహిదీపట్నం ఫిబ్రవరి 5 : రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న మిస్టర్ బాడీ బిల్డింగ్ పోటీల పోస్టర్‌ను సోమవారం టోలిచౌకిలో ఎన్ఎంఎం కన్‌స్ట్రక్షన్స్ ఎండీ, కార్వాన్ నియోజకవర్గం ఎంఐఎం నాయకుడు అబ్దుల్ సలాం ఖాలేదీ, నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ నెల 25 న మహబూబ్‌నగర్‌లో ఈ పోటీలను నిర్వహించనున్నట్లు ఆసక్తి గల బాడీ బిల్డర్లు ఈ పోటీలలో పాల్గొన వచ్చని నిర్వాహకులు ఇమ్రాన్, షారుఖ్ తెలిపారు. వివరాలకు 9985525258, 6301296622 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL SENIOR CIVIL JUDGE, AT HYDERABAD
O.S.No. 1010 OF 2018
BETWEEN:
Smt. Kasula Sukanya W/o Kasula Nityanand, aged about 58 years, Occ: Housewife, R/o H.No.1-7-301 & 302, Bakaram, Musheerabad, Hyderabad-500020. ...Plaintiff
AND
Sri. A.Narasimha Kumar S/o A.Ramulu and 04 Others ....Defendants 1 to 5
To,
Smt. M.Vijaya Lakshmi W/o M.Satyapal, aged about 62 years, Occ: Retired Govt Servant, R/o 5th Block, 5th floor, Janapriya Apartments, Tarnaka, Hyderabad -500007.
Whereas the plaintiff has filed above suit for PARTITION against the Defendants 1 to 5 and the Hon'ble Court was pleased to issue Summons/Notices through paper Publication to the DEFENDANT NO.4 as the summons and the Notices are returned/refused by the Defendant No.4.
Please Take notice that the above said case is posted for your appearance on 09-02-2024, on that day you should appear either through an advocate or in person before the Hon'ble court at 10-30 A.M. without fail, if you fail to appear before the Hon'ble court on the above said day the case will be decided as ex-parte.
SCHEDULE OF PROPERTY : All that part and parcel of House bearing H.No. 1-5-3/13/1, Street No.15, admeasuring 255 Sq.yards, situated at Bakaram, Musheerabad, Hyderabad, District bounded by: NORTH: Open Well SOUTH: Neighbor's property, EAST: Neighbor's property, WEST:Neighbor's property & Road
M/s JSR LAW ASSOCIATES,Advocates, # 3-6-181/1, Hyderguda, Hyderabad - 500029.
COUNSEL FOR PLAINTIFF.

PUBLIC NOTICE
The General Public and all concerned are hereby informed that my client **Sri C.R. KIRAN KUMAR,** S/o Late C.R. Prasad, aged about 36 years, Occ: Pvt. Employee, R/o H. No.12-10-587/1/4, Indira Nagar, Road No.2, Warasiguda, Secunderabad is the owner in respect of all that Portion of House No.12-11-197/G, admeasuring 60 sq. yards or 50.16 sq. meters, in survey no.29/1, situated at Bapan Basthi, Warasiguda, Secunderabad. My client has executed a registered General Power of Attorney vide document no.**1435 of 2019, dated 29.04.2019,** registered before Sub Registrar Office Marredpally in respect of above mentioned property in favour of **SRI K. KALYAN CHAKRAVARTHY,** S/o Late K. Rama Kanth, aged about 47 years, Occ: Business, R/o 12-10-586/1/2, G-1, Sree Satyadev Nilayam, Medibavi, Sethaphalmandi, Secunderabad. My client through this notice hereby informed that the said General Power of Attorney vide document no.**1435 of 2019** is hereby cancelled/revoked and the attorney holder has no manner of right, title or interest in the above said property. If any document that may be executed by the attorney holder i.e. **SRI K. KALYAN CHAKRAVARTHY** based on GPA the same is treated as null and void. My client through this publication calls upon the general public not to deal with the above mentioned property as the said GPA document no.1435 of 2019 hereby cancelled.
Sd/- **Jakkula Sridhar,** Advocate
Plot No.2, Road No.6, Trimurthy Colony, Mahendra Hills, East Marredpally, Secunderabad.